నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నల్గొండ యాదాద్రి సూర్యాపేట
సోమవారం 08, సెప్టెంబర్ 2025 పేజీలు - 8



# వయోవృద్ధుల కోసం ప్రభుత్వం స్పెషల్ పోర్టల్

## కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : తల్లిదండ్రుల.. వయో వృద్ధుల పోషణ చట్టం 2007, నియమావళి 2011 ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లాలోని వయోవృద్ధులకు తెలియజేయునది ఏమనగా రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ దగ్గర ట్రిబ్యునల్ కేసుల, జిల్లా కలెక్టర్ దగ్గర అప్పిలేట్ కేసుల వివరములు. పెండెన్సీ, ఉత్తర్వుల వివరాలను ఎవరికి వారు ఇంటి వద్ద నుండి తెలుసుకొనుటకు వీలుగా ప్రభుత్వం టిఎస్‌సిఎంఎంఎస్ పోర్టల్‌ను తీసుకొచ్చింది. దీంతో వయోవృద్ధులు తమ మెయింటెనెన్స్ సంబంధించిన కేసుల దరఖాస్తులను టిఎస్‌సిఎంఎంఎస్ ఆన్‌లైన్ పోర్టల్ లేదా మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని వయోవృద్ధులు తమ కేసులను పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్త దానం

## - రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డిఎస్పి కె.శివరాం రెడ్డి

వివరాలు 8లో

# వృద్ధులు పెన్షన్ కోసం... ఎదురు చూపులు ఇంకెన్నాళ్లు..

## - పెన్షన్ రూ 4,6 వేలకు పెంపు హామీ అమలు ఎప్పుడు..!

## - కొత్త పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

## - పెన్షన్ల ప్రత్యేక కార్యాచరణ.. సాధ్యమయ్యేనా...

## - మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఏది




నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ఎన్నికల సమయంలో తెలంగాణ కాంగ్రెస్ 6 గ్యారెంటీలను ప్రకటించి అధికారంలోకి వస్తే వృద్ధులకు పెన్షన్ రూ. 4016వేలు, దివ్యాంగులకు రూ. 6016 ఇస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది.కానీ ఫిబ్రవరిలోనే కొత్త పింఛన్ డబ్బులు ఇస్తారని లబ్ది దారులు ఆశించారు. కానీ, ప్రభుత్వం నుంచి వస్తున్న సమాచారం మేరకు ఈ నెల కూడా పాత ఫించన్లే అందనున్నాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం పింఛన్లు పెంచుతామని చెప్పినా, ఇందుకు సంబంధించి సర్కార్ నుంచి ఎటువంటి స్పష్టత రాకపోవడంతో అధికారులు ఈ నెల కూడా పాత పద్ధతిలోనే పింఛన్లు చెల్లించేందుకు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమల్లో భాగంగా కొత్త పెన్షన్ల విధానానికి తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు చెప్పినా, అమరు పరచడం పూర్తిగా విఫలం చెందింది. కొత్త పెన్షన్ల కోసం జిల్లా ప్రజల నుంచి ఆర్జీలు ఎక్కువ మొత్తంలో వచ్చాయి. ప్రభుత్వం వెంటనే కొత్త పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని దరఖాస్తు దారులు కోరుచున్నారు. దరఖాస్తుల్లోమహిళలే ఎక్కువగా ఉండటం విశేషం. మహిళలకు అత్యంత ప్రాధ్యాణ్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినా, ప్రయోజనం మాత్రం శూన్యం. జిల్లాలో సుమారు 203773 వేలమంది ఆసరా పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో వృద్ధులు, దివ్యాంగులు,

మిగతా 3లో

## ప్రభుత్వాసుపత్రిలో


# మెరుగైన వైద్య సేవలు శూన్యం...

## - 30 పడకల నుండి 50 పడకలు మారిన తీరు మారలే..

## - 300 నుంచి 400 మంది అవుట్ పేషెంట్ విభాగం...

## - జిల్లా కలెక్టర్ పలుమార్లు సందర్శన - నియమించని క్యాడర్స్ స్ట్రెంత్

## - హెల్త్ కమిషనర్ ఏం చర్యలు తీసుకున్నారు..?



నిరుపయోగంగా ఉన్న ఆపరేషన్ థియేటర్





ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్యం రోగుల రద్దీ..

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఆహనా పెళ్ళంట సినిమాలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ కోట శ్రీనివాసరావు కోడిని సూరుకు వేలాడదీసి ఉట్టి సద్ది అన్నం తింటూ చికెన్ తింటున్నట్టు అనుభూతిని ఆస్వాదిస్తాడు. అదే మాదిరిగా మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రి తీరు మారిపోయిందనడంలో అతిశయోక్తి లేదు. 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి 50 పడకల సామర్థ్యం వరకు పెరిగినా కానీ అక్కడ మెరుగైన వైద్య సేవలు

మిగతా 3లో

# ప్రతీ రైతుకు యూరియా అందిస్తాము

## రైతులకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి భరోసా

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ఆదివారం మిర్యాలగూడ నియోజకవర్గంలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అగ్రికల్చర్ ఏవోలు, ఏఈవోలు, సీఈఓలు ఇతర అధికారులు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతీ రైతుకు, ప్రతీ ఎకరాకు యూరియా అందేవిధంగా ప్రతిఒక్కరం కృషి చేయాలి అన్నారు. బ్లాక్ మార్కెట్‌కి దళారులకు యూరియా అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులను ఇబ్బందులు పెట్టేందుకు కేంద్రం యూరియా కొరత పెట్టి చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టె విధంగా మనకి వచ్చిన యూరియాను అవసరమైన ప్రతీ రైతుకు అందేవిధంగా ఒక ప్రణాళికతో చేయాలి అన్నారు.. అలాగే రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం.. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, రైతుల పక్షాన ఉండి రైతులకు అండగా ఉంటామని అన్నారు.



# మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడిగా పగడాల దేవేందర్



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం చామలేడు మత్స్యకారుల సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడిగా చామలేడు గ్రామానికి చెందిన పగడాల దేవేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం చామలేడు గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన మత్స్య సహకార సంఘం సొసైటీ సభ్యుల సమక్షంలో పగడాల దేవేందర్‌ను చామలేడు మత్స్యకార సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కట్ట లింగయ్య (మేస్త్రి) ప్రధాన కార్యదర్శిగా కట్ట రామకృష్ణ, డైరెక్టర్లుగా చాడ యాదయ్య,చాడ శంకర్,కట్ట చందు,సంగెం గణేష్, పొగాకు శ్రీనివాస్, పర్సనబోయిన శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చామలేడు గ్రామపంచాయతీ పరిధిలో మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి తన శాయశక్తులా కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన చామలేడు మత్స్యకారుల సంఘం నాయకులకు, పగడాల దేవేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చామలేడు మాజీ సర్పంచ్ చాడ చక్రవర్తి, వెలుగు యాదయ్య, కట్ట శ్రీశైలం, చాడ మల్లేశం, సంగెం సత్యనారాయణ, పొగాకు నారాయణ పాల్గొన్నారు.

# బాల్య స్నేహితునికి సాయం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప కు చెందిన బోడ శ్రీనివాస్ కు అతని బాల్య స్నేహితులు ఆర్థిక సాయం అందచేశారు. కొంతకాలంగా అస్వసతకు గురైన శ్రీనివాసులుకు మోత్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1995-96 పదో తరగతి బ్యాచ్ కి చెందిన అతని స్నేహితులు ఆదివారం గ్రామంలో పరామర్శించారు. స్నేహితుల సహకారంతో సేకరించిన రూ. 42 వేలను వైద్యం కోసం అందించి ధైర్యం చెప్పి ఆరోగ్య విషయాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బాల్య స్నేహితులు గుంటి అయిలయ్య, బైరగానిసావిత్రి, హనుమకొండ శ్రీనివాస చారి, నారమళ్ళ ధనంజయ,చెడిపల్లి రఘుపతి ,పోచం వెంకన్న, చిలిపోజు లక్ష్మణాచారి,లొడంగి రామకృష్ణ,బండ శ్రీను, పురుగుల లక్ష్మీ నర్సయ్య, జంగ నాగరాజు, చిరందాస్ బ్రహ్మచారి, ముత్యం రెడ్డి, కర్ణాకర్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందచేత

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటి పరిధిలోని 14వ వార్డుకు చెందిన కోలపూడి వరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని ఆదివారం అందచేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు కోలపూడి యోహాన్ మాట్లాడుతూ 14,15 వార్డులలో ఎవరు చనిపోయిన వారి కుటుంబానికి అంబేద్కర్ కమిటీ తరపున బియ్యం వంటి ఇతర సహాయాలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇర్మియ, ఇమ్మానుయేలు, యేసురత్నం, బెంజిమెన్, రాజశేఖర్, మహేష్, అంబేద్కర్, సుధాకర్,శ్రీను, జ్ఞానమ్మ,సుగుణ, శ్రీవిద్య, కమల, విక్రమ్, నిఖిల్, యశ్వంత్ పాల్గొన్నారు.



# బృందావన్ కాల్వ మరమ్మత్తులు చేసి సాగునీరు అందించాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : బృందావన్ కాల్వ మరమ్మత్తులు చేసి కొండగడప, సదర్శపురం, పాటిమట్ల గ్రామాలకు సాగునీరు అందించడంతో పాటు, సదర్శపురం నుండి పాటిమట్ల వరకు బిటి రోడ్డు నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బృందావన్ కాల్వను, సదర్శాపురం నుండి పాటిమట్ల మధ్య రోడ్డును పార్టీ నాయకులతో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు రెండు, మూడు దశబ్దాల క్రితం కొండగడప, సదర్శపురం, పాటిమట్ల గ్రామాలకు సాగునీరు అందించాలనే ఉద్యేశం తో నిర్మించిన బృందావన్ కాల్వ నిరాధరణకు గురై, చెత్త చెదారంతో నిండిపోయి నిరూపయోగంగా ఉందని అన్నారు. మూడు, నాలుగు గ్రామాలకు దాదాపు రెండు వేల ఎకరాలకు సాగు నీరందించే బృందావన్ కాల్వకు ప్రభుత్వం వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పాటిమట్ల నుండి సదర్శపురం మధ్య మట్టిరోడ్డు అధ్వానంగా ఉందని రెండు గ్రామాలు వెళ్లే ప్రజలు, ఆ ప్రాంత రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే బిటి రోడ్డు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సీనియర్ నాయకులు వనం శాంతికుమార్, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, రాచకొండ కనకయ్య, కురిమేటి సోమయ్య, రాచకొండ నవీన్, అన్నవరం నారాయణ, కొమ్ము మల్లయ్య, దొండ సోమయ్య పాల్గొన్నారు.

# జీఎస్టీని సులభతరం చేసిన కేంద్ర ప్రభుత్వం

## - బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ పేద,రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకున్నదని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో బిజెపి జిల్లా పార్టీ ఆధ్వర్మంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మట్లాడారు. మోడీ ప్రభుత్వం ఎల్లప్పుడు పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వలన పేద, మధ్యతరగతి కుటుంబాలకు లాభం చేకూరబోతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు,పన్నుల భారం వలన ఇబ్బందులు పడిన సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కర్ణలు ఊరట కలిగిస్తున్నాయని అన్నారు. ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు పేదల అభ్యున్నతి పట్ల మోడీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి జరగడం లేదని, పెట్టుబడులు రాకపోవడంతో పరిశ్రమలు కుదేలవుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగిరెడ్డి, రాజేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నరినాయక్; సత్యనారాయణరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు,నరేందర్‌రెడ్డి, శేషగిరిరావు,అశోక్,నాగయ్య, శంకర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, రమేష్ నాయుడు, రామ్మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు,రాజునాయకఖఖ్, రాము, విమల, కృష్ణవేణి, రాంరెడ్డి, సందీప్, సైదులు, నాగసైదులు, లక్ష్మయ్య, హిందూజా, శ్రీను, లక్ష్మణ్ నాయక్, నాగేశ్వరరావు, మగతానాయక్, విద్యాసాగర్,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** జీఎస్టీ సంస్కరణలు గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ప్రత్యేక్షంగా పరోక్షంగా ప్రయోజనాలను తెస్తాయని, పలు వినియోగ వస్తువులకు జీరో స్లాబ్ రేటు ధరలు తగ్గించి, భరించగలిగే సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయని భాజపా నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రలోని బస్టాండ్ ఆవరణంలో భాజపా మండల కమిటీ అధ్యక్షులు కైరంకొండ అశోక్ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు పై హర్షం వ్యక్తం



చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, మాజీ పట్టణ, మండల కమిటీ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, మాజీ జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య, ఉడుగు యాదయ్య, ఉబ్బు బుచ్చయ్య, ఉడుగు వెంకటేశం, కట్ట కృష్ణ, నూనె సహదేవ్, పొట్టబత్తిని బాలరత్నం, పర్ని శ్రీను రెడ్డి, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి పబ్బతి శేఖర్ గౌడ్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి లగ్గోని పాండు, మలిగే వెంకటేశం, మునగాల ఉపేందర్ రెడ్డి, కడవేరి పాండు, ఎల్లంకి పాండు, వెంకట్ రెడ్డి, భాస్కర్, రవీందర్, శ్రీనివాస్, మల్లేష్, దుర్గయ్య పాల్గోన్నారు.



**చౌటుప్పల్ :** జీఎస్టిలో మార్పులు సామన్య ప్రజలకు తోడ్పడుతుందని భాజపా రెడ్డి బావి గ్రామ బూత్ అధ్యక్షులు నందగిరి వెంకటేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ జీఎస్టీ పై కొన్ని మార్పులు చేయడం నాలుగు జీఎస్టీ స్లాబ్ స్థానంలో ఇప్పుడు కేవలం ఐదు శాతం 18 శాతం పన్ను రేట్లు ఉండేలా నిర్ణయం పట్ల సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం వలన ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం వలన చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి మహిళలు, యువతకు మేలు కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తా

## - ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్



అడవిదేవులపల్లి,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని వస్త్రంతండాకు చెందిన జీరవాత్ జగన్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ జగన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జగన కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గోపగాని హను మంతు, దేశీయనాయక్, పాండు,మోతీలాల్, రవీందర్‌నాయక్,హనుమయ్య పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన గోవింద్‌రెడ్డి



గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిప్‌టేషన్ కింద పనిచేస్తున్న గోవింద్‌రెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. గోవింద్‌రెడ్డి అవార్డు పొందడం పట్ల ఎంఈవో,హెచ్‌ఎం చత్రునాయక్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆదివారం సంతోషం వ్యక్తం చేశారు. గోవిందరెడ్డి మఠంపల్లి వి.వి హైస్కూల్లో విద్యాభ్యాసం చేసి అదే పాఠశాలలో 2000 సంవత్సరంలో ఉపాధ్యాయుడిగా నియమితులయ్యారు. విద్యార్థులకు మంచి బోధించడమే కాకుండా లయన్స్‌క్లబ్ సభ్యుడిగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది.

# వృద్ధులు పెన్షన్ కోసం..
# ఎదురు చూపులు ఇంకెన్నాళ్లు..

*(మొదటిపేజీ తరువాయి)*

వితంతువులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు కొత్త పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారు. 10 రకాల పెన్షన్లను ప్రభుత్వం అందిస్తోంది. ఆయా కేటగిరీల్లో ఫంక్షన్ పొందేవారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4,58,677 మంది ఉన్నారు.వారిలో వృద్ధాప్య పెన్షన్ దారులే అత్యధికంగా ఉన్నారు. వృద్ధాప్యం 72363 మంది ఉన్నారు.దివ్యాంగులు 30411 మంది ఉన్నారు.చేనేత 2960 మంది,కల్లుగీత 7274 మంది, హెచ్ఐవి193,ఒంటరిమహిళలు 7605 మంది, పైలేరియా 1068,డయాలసిస్ 187,ఆర్ట్స్ 2046 మంది దరఖాస్తు చేసుకున్నారు. రూ.52,12,34,768 ప్రభుత్వం కేటాయించాల్సి ఉంది.

***త్వరలో అర్హుల గుర్తింపు...***

ఇప్పటికే నల్గొండ జిల్లాలో 2,03773 మంది లబ్ధిదారులు గుర్తింపు.

***సాలమ్మ, దివ్యాంగురాలు....***



ఆసరా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న ఇప్పటివరకు సాంక్షన్ కాకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఎలా బ్రత కాలో తెలియడం లేదని,పూట గడవడమే కష్టంగా ఉందని మాకు పెన్షన్ ఇస్తే ఇబ్బం దులు తొలిగిపోయి, మా కుటుంబాలకు ఆసరా కలుగుతుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి కొత్త పెన్షన్లను విడుదల చేయాలని కోరుతున్నాము.



***శ్రీశైలం దివ్యాంగుడు...***

గత ప్రభుత్వము కొత్త పెన్షన్లు ఇవ్వకుండా కాలయాపన చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తీరును ప్రదర్శిస్తుంది. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పాటు పడకుండా కాలయాపన చేయడం సబబు కాదు. త్వరలో నూతన, పెంపు పెన్షన్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# కోదాడలో గణేష్ నిమజ్జనంలో అపశృతి

## - డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ పై దాడి
## - కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడలో శుక్రవారం జరిగిన నిమజ్జనంలో అపస్మృత్తి చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి పొద్దుపోయాక జరిగిన నిమజ్జన యాత్రలో కారుకి వినాయకుడిని తరలిస్తున్న వాహనం వారు సైడ్ ఇవ్వకపోవడంతో కారులో ఉన్నవారు వినాయకుడు తరలిస్తున్న వారితో ఘర్షణ పడటంతో ఇరువర్గాలతో పరిస్థితి ఉధృతంగా మారడంతో విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ వచ్చి సర్ది చెప్పేందుకు ప్రయత్నించగా ఒక వర్గం వారు రాడుతో కానిస్టేబుల్ తలపై బలంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కానిస్టేబుల్ ఉటావుటిన కోదాడ ప్రభుత్వాసులు తరలించి చికిత్స చేయించారు. విషయం తెలుసుకున్న డి.ఎస్.పి కానిస్టేబుల్ పరా మర్శించి దాడి కారణం వారిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు శూన్యం...

*(మొదటిపేజీ తరువాయి)*

రోగులకు అందడం లేదు. ప్రాథమిక వైద్యం మాత్రమే అందిస్తున్నారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్య సేవలు ప్రతి మనిషికి అత్యంత అవసరమైనవిగా మారాయి. ముఖ్యంగా ఆర్థికంగా బలహీన వర్గాలకు ప్రభుత్వ ఆసుపత్రులు జీవనాధారంగా నిలవాలి. కానీ మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపేదకు మెరుగైన వైద్య సేవలు నీటిపై రాత లాగే మిగిలిపోయాయి. ప్రతిరోజు ఔట్ పేషెంట్ విభాగం 300 నుండి 400 మంది వైద్య సేవల కోసం పేద ప్రజలు వచ్చి మెరుగైన వైద్య సేవలు లేకపోవడంతో వెనుతిరిగే పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలో ఇంత పెద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో ఇద్దరు సీనియర్ గైనకాలజిస్టులు, ఒక డెర్మటాలజిస్ట్, ఒక జనరల్ మెడిసిన్ ఉంటే ఏం లాభం. డెలివరీ లు కావాలని కింది స్థాయి సిబ్బందిపై ఒత్తిడి తీసుకొస్తున్న ప్రభుత్వం మరి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆపరేషన్ థియేటర్ ఎందుకు ప్రారంభించడం లేదు..? ఇద్దరు సీనియర్ గైనకాలజిస్ట్‌లు ఉన్నా కానీ నార్మల్ డెలివరీ కాకపోతే సిజేరియన్ చేయాల్సిన సందర్భం వస్తే రెఫర్ చేయడం తప్ప వేరే మార్గం లేదు. కారణం వారికి పని రాక కాదు ఇక్కడ పరికరాలు లేక.! ఈసీజీ, ఎక్స్ రే సర్వీసులు మాత్రమే నడుస్తున్నాయి. మరి అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్ మూలకుపడి చెదలు పడుతోందా..? మునుగోడులోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం మర్రిగూడ మండలం ఫ్లోరైడ్ రక్కసికి బలైంది. ఇక్కడ అత్యవసర సేవలు ఆర్థోపెడిక్, చిన్నపిల్లల వైద్య నిపుణులు ఉంటే నిరుపేదకు మెరుగైన వైద్యం దొరికేది. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నెలకు రెండు సార్లయినా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తారు. అయినా క్యాడర్ స్ట్రెంత్ స్పెషల్ వైద్య సేవలకు సంబంధించి ఇక్కడ ఇలాంటి నియామకాలు జరగలేదు. ఒకసారి హెల్త్ కమిషనర్ మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిని సడెన్ విసిట్ చేసి మమ అనిపించారు. ఫలితం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. ట్యూబిక్టమీ ఆపరేషన్‌కి సంబంధించి గతంలో డిపిఎల్ క్యాంపు నిర్వహించేవారు. ఇంకా ఎన్ని సంవత్సరాలు ఇబ్రహీంపట్నంలో జరిగిన సంఘటననే ఆసుపత్రి వర్గాలు అటు అధికారులు చెప్పుకొస్తారని విమర్శలు వెళ్ళు వెతుతున్నాయి. కాంటిజెన్స్ వర్కర్‌ని ఇంకా 9 మందిని రిక్రూట్ చేస్తున్నట్లు సమాచారం. అసలు స్పెషల్ వైద్య సేవలు లేనప్పుడు కాంటిజెంట్స్ వర్కర్ లను తీసుకుని ఏం చేస్తారని ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. వైద్యుల కొరత, సాంకేతిక సౌకర్యాల లేమి వంటి సమస్యల వల్ల ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో సకాలంలో చికిత్స అందక ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇది వారి ఆర్థిక భద్రతను బలహీనపరిచే ప్రమాదం ఉంది. ప్రజల ఆరోగ్యం దేశ అభివృద్ధికి బలమైన స్థంభం. అందువల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలను ఏర్పాటు చేయడం ఒక అవసరమే కాకుండా బాధ్యతగా కూడా భావించాలి. పాలకులు మారిన ప్రభుత్వ తీరు మారలేదన్న చందంగా మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్న ధర్మాస్పత్రిని చూస్తే అర్థమవుతుందని పలు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా నిరుపేదలకు ఉపయోగపడే ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని మండల ప్రజలతో పాటు చుట్టుపక్క మండలాలు కోరుతున్నారు.

# శభాష్ విజయ్ కుమార్ రెడ్డి



రాజపేట, మేజర్‌న్యూస్ : ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే గొప్ప సంకల్పంతో తాను సంపాదించిన దానిలో కొంత పుట్టి పెరిగిన ఊరికి సాయం చేస్తూ శభాష్ అనిపించుకుంటున్నాడు. రాజాపేట మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు కట్కూరు మల్లారెడ్డి కుమారుడు హైదరాబాద్ చక్రిపురం చౌరస్తా శ్రీరామ్ బేకరీ యజమాని కట్కూర్ విజయ్ కుమార్ రెడ్డి పలు సేవా కార్యక్రమంలో ముందుకు సాగుతున్నారు. గ్రామంలో ఇప్పటికే రూ. 2 లక్షలు వెచ్చించి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ప్రతి ఇంటికి గోడ గడియారాలు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పారితోషికంతో పాటు గొడుగులు అందజేశారు. గ్రామంలో వీధి వీధికి బెంచులు ఏర్పాటు చేశారు. అదేవిధంగా గ్రామంలో ఎవరైనా పేదింట్లో ఎవరైనా మృతి చెందితే 50 కేజీల బియ్యాన్ని అందజేస్తున్నారు. గ్రామంలోని గ్రామదేవతల పండుగలకు తన వంతు ఆర్థిక సాయం చేస్తూ నిస్వార్థ సేవ చేస్తున్న విజయ్ కుమార్ రెడ్డిని గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ః పట్టణానికి చెందిన జగిని శ్రీనివాస్‌కి కాలు ఫ్యాచరై కాలుకు రెండు రాడ్లు వేయడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న జిల్లా, పట్టణ



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస్‌కు హాస్పటల్ ఖర్చు నిమిత్తం రూ.43వేలు, నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారు ఆర్యవైశ్య సంఘానికి తెలియజేస్తే తమవంతు సాయం చేస్తామని సంఘం నాయకులు తెలిపారు.కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాసరావు, ఊటుకూరి నటరాజ్, కొత్త లక్ష్మణ్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, పివిటి, ఉప్పల ఉప్పల పుల్లయ్య, కందిబండ నాగేశ్వరరావు, గజ్జల కోటేశ్వరరావు, వజ్రపు శ్రీనివాస్, వజ్రపు పెద్ద వెంకటేశ్వర్లు, కందిబండ సైదయ్య, పోతుగంటి సత్యనారాయణ, నీల రామ్మూర్తి, చందా కిషన్, గుంటూరు శ్రీనివాస్, వీరవెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# 2లక్షల 30వేలు పలికిన వినాయకుడి లడ్డూ

## – దక్కించుకున్న దివ్య డిజిటల్ స్టూడియో యజమాని సురేష్



నాగార్జునసాగర్, మేజర్ న్యూస్ః మున్సిపాలిటి పరిధిలోని హిల్‌కాలనీలో క్రాంతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 23వ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం నిర్వహించిన లడ్డూ వేలంపాటలో 101 కేజీల వినాయకుడి లడ్డూను దివ్య డిజిటల్ స్టూడియో అధినేత ఎర్రబోయిన సురేష్ రూ.2లక్షల 30 వేలకు దక్కించుకున్నారు.వినాయక నిమజ్జనం ఉత్సవంలో కాలనీవాసులు అధిక సంఖ్యలో హాజరై సాంప్రదాయ నృత్యాలతో ఆనందోత్సవాలతో గడిపారు. వినాయకుడిని పవిత్ర కృష్ణానదిలో నిమజ్జనం నిర్వహించారు.

# త్యాగానికి చిహ్నంగా బహుజనులు ఆదర్శం

## కటకం నర్సింగ్‌రావు



తిరుమలగిరి మేజర్ న్యూస్ ః త్యాగానికి చిహ్నంగా బహుజనులు ఆదర్శంగా నిలవాలని మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నర్సింగ్‌రావు అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన మన ఆలోచన సాధన సమితి తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ కార్యనిర్వహణ సదస్సులో ముఖ్య అతిథిగా నర్సింగ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎస్సీ, ఎస్టీ, బిసి నాయకులు అగ్రవర్ణాల కోసం పనిచేస్తున్నారని అన్నారు. మన సామాజిక వర్గాల కోసం మనం ఆలోచన చేయాలనేదే మన ఆలోచన సాధన సమితి లక్ష్యమని అన్నారు. తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో అత్యధికంగా బిసి బిడ్డలే అమరులయ్యారని అన్నారు. మన పిల్లల భవిష్యత్తు కోసం, ఉద్యోగం ఉపాధి, విద్య అవకాశాల కోసం బిసిలందరు చైతన్యం కావాలని కోరారు. ప్రతి గ్రామంలో మన ఆలోచన సాధన సమితి జెండాను ఎగురవేసి బిసిల ఆత్మగౌరవాన్ని చాటాలని కోరారు. తిరుమలగిరి మండలం బిసిలకు కంచుకోటగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు మల్లికార్జునగౌడ్, శ్రీనివాసులు యాదవ్, అధికార ప్రతినిధి ఆవుల వెంకట్, ప్రచార కార్యదర్శులు బ్రహ్మయ్య, నరహరిచారి, కొత్తగట్టు మల్లయ్య, రాముగౌడ్, చేను శ్రీనివాసు, గాదరబోయిన లింగయ్య యాదవ్, మురళి, కందుకూరి ప్రవీణ్, స్టాలిన్, నారగోని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

### కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినీలకు

# సమయపాలనకు అందని ఉదయం టిఫిన్

### తక్షణమే ఎస్ఓ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 10:30కు శ్రీనివాస్ నగర్‌లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు మూడావత్ జగన్ నాయక్ మాట్లాడుతూ శ్రీనివాస్‌నగర్‌లో ఉన్న మాడులపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినిలకు ఆది వారం రోజు ఉదయం 8 గంటలకు పెట్టాల్సిన టిఫిను 10 45 నిమి షాలకు పెట్టడం జరిగిందని తెలిపారు. నల్గొండ జిల్లాలో జిల్లా కలెక్టర్ ఇప్పటికీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో స్పెషల్ డ్రైవ్ చేస్తూ ఎప్పటికప్పుడు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలను సందర్శిస్తున్న ఎస్ఓల తీరు ఏమాత్రం మారడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మాడుగులపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు ప్రభు త్వ అందించే మెనూ ప్రకారం భోజనం అందించకుండా 9 వ తరగతి పదో తరగతి విద్యార్థులతో చపాతీలు చేయించడం జరుగుతుందని ప్రభు త్వం నుంచి అందించే మెనూ ఏ మాత్రం అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఓ రెగ్యులర్గా పాఠశాలలకు రాకపోవడం వచ్చి సంతకం పెట్టి డీఈఓ ఆఫీస్ లో మీటింగ్ ఉందని చెప్పి వెళ్తున్నట్టు పరిస్థితి శ్రీనివాస్‌నగర్‌లో ఉన్న మాడ్గుగులపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఎస్ఓ ఈ యొక్క పాఠశాలల్లో విద్యార్థినిలకు నాణ్యమైన భోజనం అందించకుండా విద్యార్థుల పెట్టాల్సిన మటన్, చికెన్, గుడ్లు, పండ్లు, స్నాక్స్ టెండర్ల వాళ్లు అందించడంలో తీవ్రమైన నిర్లక్ష్యం జరుగుతుందని తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి టెండర్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు చేరవలసిన అన్ని వస్తువులను సకాలంలో చేరే విధంగా చూడాలని విద్యార్థులకు సమయపాలనకు అనుగుణంగా టిఫిన్ పెట్టని వర్కర్ల పై కనీసం పర్యవేక్షించని ఎస్ఓపై తక్షణం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. రెండు రోజుల కిందట కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇద్దరు వర్కర్ల మధ్య తీవ్రమైన తాగాధ జరిగి విద్యార్థుల ముందే ఇష్టానుసారం బూ తులు మాట్లాడుకుంటున్నా అక్కడే ఉన్న ఎస్ఓ ఏ మాత్రం పట్టించు కోకుండా నాకేమీ తెలియదు అన్నట్టు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. తక్షణమే విషయంపై విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి జిల్లా కలెక్టర్ నివేదిక అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వీరన్న, మిర్యాలగూడ మండల కార్యదర్శి మనీ,కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఎగిరిన ఎర్రజెండా

### సిపిఎం పార్టీలో చేరిన 20 కుటుంబాలు

### గ్రామంలో పునఃప్రారంభించిన సిపిఎం పార్టీ గ్రామశాఖ



అడ్డగూడూర్ మేజర్ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అడ్డగూడూర్ మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో నూతనంగా 20 కుటుంబాలు సిపిఎం పార్టీలోచేరడం జరిగింది. అదేవిధంగా నూతనంగా గ్రామశాఖను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. లక్ష్మీదేవికాల్వ గ్రామ సిపిఎం శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా బండి లక్ష్మీనరసింహస్వామిని ఎన్నుకోవడం జరిగింది. ఈ శాఖ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎం.డి.జహంగీర్ ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు అయిన కూడా ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ అమలు కాని హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రైతులకు యూరియా కొరతతో నిరంతరం ప్రజలు ఇబ్బంది పడుతుంటే చూసి చూడనట్టు అధికారులు వ్యవహరిస్తున్నారు తప్ప రైతులకు సరిపోను యూరియా అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మాట్లాడుతూ గతంలో లక్ష్మీదేవికాల్వ గ్రామంలో సిపిఎం పార్టీ బలమైన ఉద్యమాలు చేసే అనేకసార్లు సర్పంచ్‌గా పోటీ చేసి గెలిచిన సందర్భంగా గ్రామంలో గతంలో పార్టీ అధికార పార్టీలకు బలంగా ధీటుగా ఉండేదని అలాంటి పూర్వ వైభవం మళ్లీ వచ్చిందని అన్నారు. ఇదే ఉత్సాహంతో రానున్న స్థానిక ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థిగా బరిలో ఉంటూ సిపిఎం పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అన్ని విధాల కృషి చేస్తానని ప్రజలు కూడా సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు, సిపిఎం అడ్డగూడూర్ మండల కార్యదర్శి బుర్ర అనిల్‌కుమార్, చేనేత సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్, సిపిఎం సీనియర్ నాయకులు వల్లంబట్ల శ్రీనివారావు, పార్టీలో చేరిన సభ్యులు ఆకుల సోంమల్లు, భీమనబోయిన భద్రయ్య, పనుమాటి నాగయ్య, ఆకుల సత్యనారాయణ, అనంతుల సోమయ్య, మామిండ్ల నర్సయ్య, బండి యాదయ్య, వీరయ్య, పొన్నాల నర్సయ్య, చెరుకు యాకుబ్, చింత లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ

# అవార్డు గ్రహీత ఎం.రఘువర్ధన్ రావు



నాంపల్లి, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన పురస్కరించుకొని ఏటా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ప్రభుత్వం నిర్వహిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి అవార్డులు ఇవ్వడం పరిపాటి ఈ నేపథ్యంలో నాంపల్లి మండలంలోని రేఖ తండా ఉపాధ్యాయులు ఎం.రఘువర్ధన్ రావు విద్యారంగంలో విశిష్ట సేవలు అందించినందుకు ప్రభుత్వం గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి సమక్షంలో అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాలు రఘువర్ధన్ రావును అభినందించారు.

# హజరత్ అబ్బాస్ దర్గా ముఖ ద్వార నిర్మాణానికి శంకుస్థాపన

### దర్గా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

### చైర్మన్ రమేష్ రాజు, ముత్తావలి చాంద్ పాషా



చింతపల్లి, మేజర్‌న్యూస్ : పీకే మల్లేపల్లిలోని హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ముఖద్వారానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని దర్గా కమిటీ చైర్మన్ కె.వి. రమేష్ రాజు, దర్గా ముత్తావలి మహమ్మద్. చాంద్ పాషా అన్నారు. హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ముఖ ద్వారా శంకుస్థాపన కార్యక్రమంలో పలు జిల్లాల నుండి, మండలాల నుండి, అన్ని గ్రామాల నుండి భక్తులందరు విచ్చేసి సుమారు 90 సంవత్సరల చరిత్ర గల పవిత్ర దర్గా యొక్క ముఖ ద్వారంకు శంకుస్థాపన చేయడం జరిగింది, గత 18 సంవత్సరాల నుండి తాత్కాలిక ఇనుప కమాన్‌ను ఈదురు గాలితో కూలిపోవడం జరిగింది. పునర్నిర్మాణం చేయుటకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ చైర్మన్ కెవి.రమేష్ రాజు, శివాలయ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతిరావు, దర్గా ముత్తావలి మహమ్మద్ చాంద్ పాషా, కమిటీ సభ్యులు, సయ్యద్ పాషా, యూసుఫ్ పాషా, షరీఫ్ పాషా, జెల్లా అబ్బయ్య, ముచ్చర్ల పర్వతాలు, ముచ్చర్ల యాదయ్య, తాళ్ల కృష్ణ, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# కంచర్ల కోటిరెడ్డి స్ఫూర్తితో కార్మిక కర్షక పోరాటాలు నిర్వహించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు**



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : కంచర్ల కోటిరెడ్డి స్ఫూర్తితో ఈ ప్రాంతంలో కార్మిక కర్షకులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ కంచర్ల కోటిరెడ్డి నాలుగో వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి వారు మాట్లాడుతూ పాలకులకు ముందు చూపు లేకపోవడం వల్లనే ఈ రోజు ఈ రాష్ట్రంలో రైతాంగం మొత్తం యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సరిపడా యూరియా పంపించినామని చెప్తున్నా బిజెపి కేంద్ర మంత్రులు ఆ యూరియా ఎటు పోయిందో, ఎవరి దగ్గర ఉందో కూడా చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అన్ని రాష్ట్రాలకు సమ ప్రాధాన్యత ఇవ్వాల్సినటువంటి కేంద్ర ప్రభుత్వం కొన్ని రాష్ట్రాల పట్ల అవలంబిస్తున్నటువంటి సవతి తల్లి ప్రేమ వల్లనే రాష్ట్రాలలో సమస్యలు పరిష్కారం కాకుండా పేరుకు పోతున్నాయని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా సమస్యల పరిష్కారం మీద చొరవ చూపాలని సమస్యను కేంద్రం మీద నెట్టి మీనమేషాలు లెక్కవేయొద్దని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, సిపిఎం సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, సిపిఎం మండల నాయకులు కోట్ల శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరరావు, ఆశీర్వాదం, కంచర్ల లలితమ్మ, గోపి, అంజయ్య, సైదాచారీ, ఎల్లయ్య, ప్రవీణ్, బోడియా, కీర్య తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళనం





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ముస్లిం మైనారిటీ సోదరుల అభ్యున్నతికి రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి ఫలాలు అందించాలని అందుకు ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు అంకితభావంతో కృషి చేయాలని అమీర్ షరీఫ్, అన్వర్, మన్నాన్ లు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణ శివారులోని తిరుమల టౌన్‌షిప్‌లో వేములపల్లి గ్రామ మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళనంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50సం.రాల క్రితం గ్రామం విడిచి వెళ్లిన వారు, ప్రస్తుత నివాసం ఉంటున్న 100 మంది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్రతుకుతెరువుకై పల్లె ప్రాంతాలను విడిచి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లి వివిధ వృత్తులలో స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు వారందరినీ ఒకే చోట కలుసుకునే విధంగా ఈ ఆత్మీయ సమ్మేళనం ఎంతగానో దోహద పడినట్లు వారన్నారు. అనంతరం ముస్లిం పెద్దలను మరియు సంఘ సేవకులైనా మునీర్, రషీద్, జావిద్, జలాల్, రావుఫ్, కాలిమ్ సాబ్ లకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో రహీం, ఇమామ్, అబ్రార్, షౌకత్, హమీద్, సత్తార్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి కేంద్రీయ విద్యాలయలో నేడు ఇంటర్వ్యూలు




భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : పీఎం కేంద్రీయ విద్యాలయ, భువనగిరిలో 2025-26 విద్యాసంవత్సరానికి గాను ఒప్పంద ప్రాతిపదికన నియామకానికి సోమవారం వాక్-ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించబడును. సోమవారం ఉదయం 9:00 గంటలకు పీఎం కేంద్రీయ విద్యాలయ, డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీస్ సమీపంలో ఎన్‌హెచ్-163, సర్వే నెం.26, భువనగిరిలో ఇంటర్వ్యూలు జరుగును. అభ్యర్థులు బి.ఇ., బి.టెక్ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్) అర్హతతో కనీసం ఒక సంవత్సరం అనుభవం కలిగి ఉండాలి. ఇంటర్వ్యూ కే.వి.ఎస్. నిబంధనల ప్రకారం జరుగుతుంది. హిందీ, ఇంగ్లీష్ భాషల్లో బోధనలో ప్రావీణ్యం అవసరం. ఆసక్తిగల అభ్యర్థులు నిర్ణయించిన తేదీ, సమయానికి అసలు సర్టిఫికెట్లు, ఒక సెట్ స్వీయ సంతకం చేసిన ప్రతులు, ఇటీవల తీసిన పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో ప్రత్యక్షంగా విద్యాలయానికి హాజరుకావాలని భువనగిరి కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# చంద్ర గ్రహణం సందర్భంగా స్వర్ణగిరి ఆలయం మూసివేత



భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ : భూలోక వైకుంఠమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో 07 -09 - 2025 ఆదివారం నాడు రాహు గ్రహ గ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా త్రికాల ఆరాధనలు, నివేదనలు పూర్తి చేసుకొని ఉదయం 11:30 గంటలకు ఆలయ కవాట బంధనం చేశారు. అనంతరం 08-09 - 2025 సోమవారం ఆలయ శుద్ధి పుణ్యాహవచనం సంప్రోక్షణ అది కార్యక్రమాలు పూర్తి చేసుకొని మధ్యాహ్నం 2:30 గంటలకు భక్తులకు శ్రీ వారి దర్శన భాగ్యం కల్పి స్తారు. కావున 07-09-2025 నుండి 08-09-2025 మధ్యాహ్నం 2:30 గంట ల వరకు స్వర్ణగిరి క్షేత్రంలో అన్ని ఆర్జిత సేవలు దర్శనాలు నిలిపివేయబడును. భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు దిట్ట కవి శ్రవణా చార్యులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# భారత నివికాదళానికి ఎంపికైన దినేష్‌రెడ్డికి సన్మానం

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నారాయణ దినేష్‌రెడ్డి భారత నివాదళం సెలక్షన్‌లో ఎంపికయ్యారు.ఆదివారం సిపిఐ మండల కార్యదర్శి షేక్ యాకూబ్ దినేష్‌రెడ్డిని శాలువాతో సన్మానించి మాట్లాడారు. చిన్న గ్రామంలో జన్మించిన దినేష్‌రెడ్డి నావికాదళంలో ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్న ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్న తోటి స్నేహితులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సి 2002-2003 బ్యాచ్‌కి చెందిన కొండాపురం వాస్తవ్యులు గడ్డం మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తోటి మిత్రులు ఒకరొకరు చేయి చేయి కలిపి నిధులు జమ చేసి గడ్డ మహేష్ కుటుంబ సభ్యులకు ఆదివారం రూ.45,000/- రూపాయల ఆర్థిక సహాయంను అందజేసి మానవత్వం చాటుకున్నారు.కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి అన్ని విధాలుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా, నిజమైన మానవత్వంతో కష్టాల్లో ఉన్నవారికి తోడుగా నిలవడమే స్నేహబంధం అని తోటి స్నేహితులు మరోసారి నిరూపించారు.ఆర్థిక సహాయం చేసిన స్నేహితులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సైదేశ్వరరావు తీరుతో తెదేపాకు తీరని నష్టం

**- అనధికారిక సమావేశాల పై రాష్ట్ర, కేంద్ర నాయకత్వానికి ఫిర్యాదు**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి**

**- తెదేపా కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఓరుగంటి ప్రభాకర్**



కోదాడ, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వాలు అనుమతి లేకుండా అనధికారికంగా సమావేశాలు నిర్వహిస్తున్న ముత్తినేని సైదేశ్వరరావు తీరుతో తెలుగుదేశం పార్టీకి తీరని నష్టం జరుగుతుందని ఆ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఓరుగంటి ప్రభాకర్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సైదేశ్వర రావు తీరును తీవ్రంగా ఖండించారు. రెండు సంవత్సరాల క్రితమే రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కమిటీలు అన్ని రద్దు చేయబడ్డాయని, ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలు లేకపోయినా పార్టీ నియమా వాళికి విరుద్ధంగా కార్యకర్తలను తప్పుదోవ పట్టించి గందరగోళం సృష్టించడంతో పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందని అన్నారు. అనధికారిక సమావేశాలపై కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎక్కువ స్థానాలు గెలుచుకునేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వేమూరి సత్యనారాయణ, జనపనేని కృష్ణ, వేమూరి సురేష్,గోపి, పిడతల శ్రీను, బండ్ల యాదయ్య, నెల్లూరి రవి, శ్రీనివాస్ గౌడ్ సైదా, వనపర్తి నాగేశ్వరరావు, వాత్సవ, లక్ష్మయ్య, వీరస్వామి, నాగరాజు, వీరబాబు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాదం మహాభాగ్యం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః పట్టణ కేంద్రంలోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో గాంధీ పార్కు ఆవరణలో నెలకొల్పిన గణనాథుని నవరాత్రులలో భాగంగా ఆదివారం అన్నప్రసాద కార్యక్రమం కమిటీ తరుపున వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త మంచికంటి భాస్కర్ గుప్త, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డిలు కలిసి వితరణ ప్రారంభించారు. కార్యక్రమంలో శివాజీ యూత్ కమిటీ అధ్యక్షులు గుజ్జుల సురేందర్ రెడ్డి, గణపతి ఉత్సవ నిర్వాహక అధ్యక్షులు బత్తుల శ్రీశైలం గౌడ్, మాజీ ఎఎంసి చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్, రామాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, డాకోజీ లక్ష్మి నారయణ, తాడూరి పరమేష్, ఉడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, రాజాపేట అశోక్, మంచికంటి వెంకటేశ్వర్లు, కాట్రగడ్డ శ్రీనివాస్, పోలోజు భాస్కర చారి, బొడ్డు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శోభయమనంగా గణనాథుని నిమజ్జనం



చౌటుప్పల్, మేజర్ న్యూస్ ః మండల పరిధి చింతలగూడెం గ్రామం స్ఫూర్తి యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడు నవరాత్రులు పూజలు అందుకొని శనివారం శోభయాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా స్వామివారి లడ్డు ప్రసాదం వేలం నిర్వహించగా, వేలంలో పాల్గొని ఎర్నం శ్రీనివాస్ 33,000 రూ॥లకు లడ్డు ప్రసాదం కైవసం చేసుకున్నారు. స్వామి వారి పండ్లు ఎర్నం యాదయ్య దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారిని కమిటీ అధ్యక్షులు సన్మానం చేసి లడ్డు ప్రసాదం పండ్లనున అందించారు. నిమజ్జనంలో మహి ళలు అధిక సంఖ్యలో పాల్గొని వివిధ నృత్యలలో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః జర్నలిస్ట్‌ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘం నాయకులు జర్నలిస్టులకు శాలువాలను కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకవచ్చి పరిష్కార మార్గానికి మార్గదర్శకులైన జర్నలిస్టులను సన్మానించడం సంతోషంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కోల విశ్వనాథం, కొత్త లక్ష్మణ్, శ్రీనివాసరావు,రాచకొండ శ్రీనివాసరావు,ఊట్కూరు నటరాజు, జూలూరి అశోక్, గజ్జల కోటేశ్వరరావు, గెల్లి లక్ష్మీనరసింహారావు, మాశెట్టి సైదయ్య, తడకమల్ల పరమేష్, బోనగిరి అంజయ్య, నీలా రామ్మూర్తి, ఉప్పల పుల్లయ్య పాల్గొన్నారు.

## నేటి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### బుర్ర శ్రీనివాస్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ ః ప్రజా సమస్యలు పరిష్కార నిమిత్తం నేడు ఎంపిడిఓ ఆఫీసు ముందు ఉదయం 11 గంటలకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమానికి అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు హాజరై విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పూర్తిగా నెరవేర్చనందున వారు అమలు చేస్తున్న కొన్ని పథకాలు కాంగ్రెస్ పార్టీ వారికే అందజేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లను నిజమైన లబ్ధిదారులకు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇవ్వడం జరుగుతుంది. వృద్ధాప్య పింఛన్ వితంతు పింఛన్లు వికలాంగులకు ప్రభుత్వం వచ్చిన కానుండి కొత్త వారికి ఇప్పటివరకు అవకాశం లేకుండా ఉండడం చేత చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. అలాగే గ్రామాలలో గ్రామపంచాయతీలు పాలకులు లేకపోవడం చేత పారిశుద్ధ్యం లోపించి ప్రజలకు అవసరమైన వసతులు మంచినీరు వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత 15 రోజుల నుండి ఇంటింటా సర్వే నిర్వహించడం ద్వారా ప్రజా సమస్యలు చాలా ఎక్కువగా ఉండడం చేత ధికారులు స్పందించలేకపోవడం తీవ్రమైనటువంటి బాధను కలిగిస్తుందని అన్నారు. అందుచేత సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నేడు ఉదయం 11 గంటలకు ఎంపిడిఓ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా న్యూ ఎస్సీ కాలనీలో వినాయకునికి వేద బ్రాహ్మణులచే ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం అన్నప్రసాదం భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ పుల్లంల అచ్చాలు గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ గౌడ్, జాల సైదులు మంజుల (సీతక్క), బకరం జనార్ధన్, కల్లూరి నాగరాజు, కొత్తూరు నవీన్, బాకీ చిన్నమంద భరత్, పందుల రాకేష్, మందజానీ పాల్గొన్నారు.

## చెరువుగట్టులో గణేష్ శోభాయాత్ర

నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః చెరువుగట్టు గ్రామంలో ఎస్సీ పెద్ద కమిటి హాల్ దగ్గర సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో నిలపెట్టిన గణనాథుల నవరాత్రులు నడింపల్లి శీను చేతుల మీదుగా పూజలందుకున్న స్వామి గంగమ్మ తల్లి ఒడికి చేరుతున్న సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్రను పిఏసిఎస్ డైరెక్టర్ శశిధట్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివారం ప్రశాంత వాతావరణంలో శోభాయాత్రను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు యువజన కాంగ్రెస్ నాయకులు మిట్ట వెంకటరెడ్డి, కుక్కట శ్రీకాంత్, ఖమ్మంపాటి గోపాల్, ఖమ్మంపాటి శంకర్, సత్తి గౌరీదేవి లక్ష్మయ్య, కట్ట శివాజీ, దండ లింగారెడ్డి, మధ్యల రమేష్, కమిటి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పోతులూరి వీరబ్రహ్మేంద్ర దేవాలయంలో భక్తులకు అన్నదానం



నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ సన్నిధిలో స్వామి వారికి దేవాలయ సన్నిధిలో భక్తులకు అన్నప్రసాద కార్యక్రమానికి గడుగోజు యాదమ్మ ప్రారంభించారు. ఆదివారం పౌర్ణమి పురస్కరించుకుని తాడూరి దత్తాత్రేయ శ్వేత మంచిర్యాల వాసవిలు, పండ్ల దాతలు బంధం రామ్మూర్తి పద్మ స్వామి వారికి వస్తువు రూపేణ అందజేశారు. అంతకుముందు దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపెల్లి అనంత ఆచార్యులు ఆధ్వర్యంలో పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, అన్నప్రసాద నిర్వాహకులు సత్యం ఫౌండేషన్ ఫౌండర్ గడుగోజుసత్యనారాయణచారి, గడ్డం సత్తయ్య, గడ్డం శివకుమార్, భక్తులు పాల్గొన్నారు.

## పలువురు నాయకుల కుటుంబాలను పరామర్శించిన వేముల వీరేశం







నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః ఇటీవల నార్కెట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల రాములు అనారోగ్య కారణంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం షాపల్లి గ్రామం నికిపోయి మాజీ సర్పంచ్ సిద్దగోని స్వామి గౌడ్ సోదరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, జెర్రిపోతుల భరత్‌గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, సట్టు సత్తయ్య, గడ్డం పశుపతి, మాజీ ఎంపిటిసల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేస్తున్న గురువులను ప్రభుత్వం గౌరవించడం హర్షణీయం

- పిఆర్టియుటిఎస్ మునుగోడు మండల అధ్యక్షులు యూసుఫ్ పాషా

- ఒకేసారి 8 అవార్డులు రావడం అభినందనీయం

ప్రధాన కార్యదర్శి మేకల అన్నపురెడ్డి

- రాష్ట్ర స్థాయి అవార్డు లక్ష్యంగా పని చేయాలి:మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం

మునుగోడు, మేజర్‌న్యూస్ : అంకితభావంతో పనిచేస్తున్న గురువులను ప్రభుత్వం గుర్తించి గౌరవించడం హర్షణీయం అని పిఆర్టియుటిఎస్ మునుగోడు మండల అధ్యక్షులు యూసుఫ్ పాషా, ప్రధాన కార్యదర్శి మేకల అన్నపురెడ్డిలు అన్నారు. ఈ నెల 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నల్లగొండలో జరిగిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో మునుగోడు మండలం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు స్వీకరించిన 8 మంది ఉపాధ్యాయులకు పిఆర్టియుటిఎస్ మునుగోడు మండల శాఖ తరుపున ఆదివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. మునుగోడు మండలానికి గర్వకారణంగా ఈసారి జిల్లా స్థాయిలో 8 మంది ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై అవార్డులు అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో వీరి పాత్ర అభినందనీయమని జిల్లా అధికారులు ప్రశంసించారన్నారు. ఉపాధ్యాయ వృత్తిని మహోన్నత సేవగా భావిస్తున్నామన్నారు. ఈ అవార్డులు మరింత బాధ్యతతో, సమర్పణ భావంతో విద్యారంగంలో తమ కృషిని కొనసాగించడానికి ప్రేరణనిస్తాయని తెలిపారు. దీంతో మునుగోడు మండలం ప్రతిష్టాత్మక ఘనతగా నిలిచిందన్నారు. ఇదే స్ఫూర్తితో ఉపాధ్యాయులు వీధిలో పట్ల నిబద్ధత, అంకితభావంతో పనిచేసి మండలానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తేవాలని మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయి అవార్డు లక్ష్యంగా పని చేయాలనీ పిలుపునిచ్చారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న వారిలో కున్ రెడ్డి సత్తిరెడ్డి స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్) జెడ్పిహెచ్ఎస్ మునుగోడు, పొట్లపల్లి రవీం



దర్ స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్) జెడ్పీహెచ్ఎస్, ఊకోండి, ఎన్.లింగయ్య, స్కూల్ అసిస్టెంట్ (బయోసెన్స్)జెడ్పిహెచ్ఎస్ కిష్టాపురం, ఎం.నటరాజ్ ఎస్జీటీ, ఎంపీపీఎస్ దుబ్బకాల్వ, వి.అపర్ణ ఎస్జీటీ,ఎంపీపీఎస్ మునుగోడు, ఎం.ఫ్రాన్సిస్కా ఎస్జిటి,ఎంపీపీఎస్ గుండ్లోరిగూడెం, సాయిశ్రీ ఎస్జీటీ, ఎంపీపీఎస్ కోతులారం, డి.రాజేశ్వరి ఎస్జీటీ,ఎంపిపిఎస్ కిష్టాపురంలు ఉన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులకు పలువురు అభినందనలు తెలిపారు.

# పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మున్సిపాలిటీ, పబ్లిక్ హెల్త్, ఎలక్ట్రికల్, ఇరిగేషన్, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింధి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పలు శాఖల పనుల పై రివ్యూ తీసుకొని వాటిని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అధికారులు ప్రతిఒక్కరు సామాజిక బాధ్యతతో పనిచేయాలి. అనేది ఈ యొక్క సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. మిర్యాలగూడ అధికారులు అంటే నిబద్ధత కలిగి ఉంటారు అనే సందేశం ప్రజల్లోకి తీసుకొని పోవాలన్నారు. మాలాంటి నాయకులు ఎంత చేసినా ప్రభుత్వం ఎంత చేసినా మీ అధికారులు సక్రమంగా పనిచేయకపోతే వ్యవస్థలో మార్పులు రావని అన్నారు. మా రాజకీయ నాయకుల కంటే కూడా మీ ప్రభుత్వ అధికారుల బాధ్యత చాలా ప్రధాన మైనది. మేము కొంత కాలం మాత్రమే ఉంటాము మా పదవులు శాశ్వతం కాదు కానీ అధికారులు మాత్రం శాశ్వతంగా ప్రజల తరుపున పనిచేయాల్సి ఉంటుంది అని అన్నారు. ఎవరైనా తమ డ్యూటీ సరిగా చేయకపోతే వెంటనే వారి పై కఠిన చర్యలు తీసుకుం టామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల ఉన్నత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని యరగండ్లపలి గ్రామంలో యువ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వశాంతి మహా గణపతి మండపంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరుడి కృప ప్రజలందరిపైనా ఉండాలని ప్రార్థించారు. దేశంలో గడిచిన ఎన్నో సంవత్సరాలుగా ఎన్ని ఇబ్బందులు, కష్టాలొచ్చినా దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా బడా గణేష్ ఉత్సవాలను జరుపుతున్నారని. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమం లో మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు వినమనేని రవీందర్ రావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, నాయకులు, యువ చైతన్య యూత్ అస్సోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్త దానం

- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డిఎస్పి కె.శివరాం రెడ్డి



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినం సందర్భంగా మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరంను ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరాన్ని నల్లగొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవక్త కరుణ,మానవత్వం,సత్యనిష్ఠలను స్మరించారు. యువత ప్రవక్త అడుగుజాడల్లో నడిచి సమాజానికి సేవ చేయాలని ఆయన సూచించారు. మిలాద్ కమిటీ ప్రతి ఏడాది రక్తదాన శిబిరాలు నిర్వహించి, ఎన్నో ప్రమాదాల బారిన పడ్డ రోగులకు రక్తాన్ని అందించి, రక్త దాతలుగా నిలుస్తున్నారని, మిలాద్ కమిటీ గత15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షించ దగ్గ విషయం అన్నారు. నల్లగొండలో మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులను డిఎస్పి అభినందించారు. కార్యక్రమంలో నల్లగొండ వన్ టౌన్ సిఐ ఎమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మిలాత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేలం పాటలో లడ్డూ ప్రసాదం కైవసం చేసుకున్న కాంగ్రెస్ యువనేత సోకం రాజశేఖర్ ముదిరాజ్

భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లాలో గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా జరిగాయి. మీ సందర్భంగా నవరాత్రుల్లో పవిత్రంగా ప్రత్యేక పూజలు అందుకున్న ఘనపయ్య లడ్డుకు ఎంతో విశిష్టత ఉంటుందని భక్తుల విశ్వాసం. అలాంటి లడ్డూను ఎలాగైనా కైవసం చేసుకోవాలని వేలం పాటలో పోటాపోటీగా పాట పాడుతుంటారు. ఈ కార్యక్రమంలోనే.. భువనగిరి మండలం, వీరవెల్లి గ్రామంలోని, భారత్ నగర్ గణేష్ లడ్డూను వేలం పాటలో 20కేజీల లడ్డూను రూ.25 వేలకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనేత, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సోకం రాజశేఖర్ ముదిరాజ్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా అతడి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

